APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 13-12-2024 | సంపుటి : 15 | సంచిక : 155 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

2లో




## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భ-యంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.


# జమిలికి సై!




- వన్ నేషన్-వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు !
- తమ ఎంపీలకు విప్ జారీచేసిన బీజేపీ, కాంగ్రెస్..
- లోక్‌సభ నుంచి అసెంబ్లీ వరకు ఒకేసారి ఎన్నికలు

**నీలగిరివార్త - న్యూఢిల్లీ :**
జమిలి ఎన్నికలకు సంబంధించి మరో కీలక ముందుడుగు పడింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ భేటీలో వన్ నేషన్, ఎన్ ఎలక్షన్ డ్రాఫ్ట్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావే శాల్లోనే జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు బీజేపీ, కాంగ్రెస్ విప్ జారీ చేశాయి. కాగా.. పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్

మిగతా 2వ పేజీలో...





# లగచర్ల రైతుకు 'చేతి' సంకెళ్లు!

- ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనే
- ప్రభుత్వ ఆధిపత్య అహంకారానికి నిదర్శనం
- ఇదేమి ప్రజా పాలన? ఇదేమి పోలీస్ రాజ్యం?
- రైతుల పట్ల సర్కారు తీరుపై దాసోజు ఆగ్రహం
- సీఎం వైఖరి పాశవికతకు పరాకాష్టని మండిపాటు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు సంకెళ్లు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లిన ఘటనపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల గిరిజన బాధితులపై ఇంత కోపమెందుకు ముఖ్యమంత్రి గారూ అని మండిపడ్డారు. మీ వైఖరి పాశవికతకు పరాకాష్ట అని విమర్శించారు. దౌర్జన్యంగా భూములు లాక్కునే ప్రయత్నం చేసింది చాలక, తప్పుడు కేసులు పెట్టి, ఆఖరికి జైళ్లలో

మిగతా 2వ పేజీలో...



# అబ్రకదబ్ర!



## మంత్రులుగా కొత్తగా ఆరుగురికే ఛాన్స్

## ఢిల్లీ బాటలో టీ కాంగ్రెస్ నేతలు



## సిక్స్ ఫిక్స్?


- మంత్రుల జాబితా ఇప్పటికే ఖరారు
- ఫైనల్ చేసిన సీఎం, డిప్యూటీ సీఎం
- పోటీపడుతున్న వారి లిస్టు పెద్దదే..
- రాహుల్ చేతిలో మంత్రదండం!
- అధిష్టానానిదే తుది నిర్ణయం

- ఆశావహులు ఎవరి వ్యూహం వారిదే
- మంత్రి పదవి కొట్టేయటమే ధ్యేయం
- మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు
- అసెంబ్లీ సమావేశాలకు గడువు లేదని వెల్లడి

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ కాంగ్రెస్ నేతలంతా కూడా ఢిల్లీ బాట పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన క్రమంలో మ-రోసారి మంత్రివర్గ విస్తరణ అంశం చర్చల్లోకి వచ్చింది. ఈ సారైనా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందా? లేదా?అన్న చర్చ జోరుగా జరుగుతోంది. తాజాగా ఈ అంశంపై స్పందించిన భట్టి విక్రమార్క మంత్రివర్గ విస్తరణలో తమ పాత్రేమీ లేదని, అంతా హైకమాండ్‌దేనని తేల్చి చెప్పారు. క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్‌లో ఎవరికి పదవులు ఇవ్వాలని, ఎవరికి ఇవ్వకూడదన్న విషయాల్ని పరిశీలించి పార్టీ అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుందని, ఆ నిర్ణయాన్నే తెలంగాణ కాంగ్రెస్ శిరసావహిస్తుందని భట్టి వెల్లడించారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలంతా హస్తినాపురానికి పయనమవుతున్నారు. ఎలాగైనా అధిష్ఠానాన్ని మెప్పింపజేసి పదవి పట్టేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఆ దిశగా వ్యూహాలు రచించి వాటిని ఆచరణలో కూడా పెట్టేస్తున్నట్లు సమాచారం. అధిష్ఠానం కంట్లో పడి మంచి పేరు తెచ్చుకోవడం కోసం ఇప్పటికే కొందరు ఢిల్లీ చేరిపోయారని, ఇంకా మరికొందరు ప్రయాణ ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుస్తోంది.

**ఎవరి వ్యూహం వారిదే..**
ఇదిలా ఉంటే ఢిల్లీకి వెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నేతలు పదవులు పొందడం కోసం పార్టీ హైకమాండ్‌తో మంతనాలు జరపనున్నారు. ఇప్పటికే ఈ విషయంపై

మిగతా 2వ పేజీలో...




2లో

# కాంగ్రెస్ లెక్కలు బోగస్!

- తెలంగాణ దివాలా తీయలేదు!
- ఆర్బీఐ హ్యాండ్‌బుక్‌లో వెలుగులోకి నిజాలు
- రాష్ట్రం అప్పుల కుప్ప అన్నది అవాస్తవం
- కాంగ్రెస్ ప్రచారానికి ఆర్బీఐ రిపోర్టు చెంపపెట్టు
- మాజీ మంత్రి హరీశ్‌రావు హాట్ కామెంట్స్

**నీలగిరివార్త - సిద్ధిపేట :**
తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం కాదని ఆర్బీఐ ఇచ్చిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2024 రిపోర్ట్ స్పష్టం అయిందని, ఇది కాంగ్రెస్కు చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు అన్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏమంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి రూ. 7లక్షల కోట్ల అప్పు ఉందని దుష్ప్రచారం చేసి తెలంగాణ పరపతి, పరువును దిగజార్చిందని మండిపడ్డారు. తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం కాదు.. దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రమని ఆర్బీఐ రిపోర్టు తేల్చి చెప్పిందని పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిన్న హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ పేద రాష్ట్రమని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా రాష్ట్రంపై తప్పుగా మాట్లాడారని గుర్తుచేశారు. గత డిసెంబర్లో కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో...




2లో

## లక్ష కేసులు పెట్టినా భయపడను

మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడి


# ఫస్ట్ టైం!



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో సీఎం రేవంత్ భేటీ
- తెలంగాణకు నిధుల కేటాయింపుపై చర్చలు
- రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కిషన్‌రెడ్డికి సీఎం విజ్ఞప్తి
- మరో ఇద్దరు మంత్రులను సైతం కలిసిన రేవంత్

**నీలగిరివార్త - ఢిల్లీ :**
సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. పలువురు కేంద్రమంత్రులతో ఆయన భేటీ అయ్యారు. మొదట కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన సీఎం.. ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు సహకరించాలని కిషన్‌రెడ్డి కోరినట్లు తెలుస్తోంది. రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయింపులో చొరవ చూపాలని కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. కాగా, సీఎం హెూదాలో రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి కిష-న్‌రెడ్డిని కలవడం ఇదే తొలిసారి. అదేవిధంగా పలువురు కేంద్ర మంత్రులతోనూ సీఎం భేటీ అయ్యారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి

మిగతా 2వ పేజీలో...



# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

- 12మంది మావోయిస్టులు మృతి?
- ఈ ఏడాది మావోయిస్టులకు కోలుకోని దెబ్బ
- నెల రోజుల వ్యవధిలోనే 60మంది మరణం
- మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**
ఛత్తీస్ ఘడ్ అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగినట్టు తెలుస్తుంది. ఈ ఎన్‌కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. బుధవారం రాత్రి నుంచి అబూజ్ మడ్ అటవీ ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. గురువారం తెల్లవారుజాము నుంచి ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యా యి. అబూజ్‌మడ్‌తో పాటు రాష్ట్రంలో మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాల్లో భద్రతా బలగాలు కూంబింగ్‌ను పెంచాయి. నెల రోజల వ్యవధిలో పోలీసుల కాల్పుల్లో సుమారు 60 మంది మావోయిస్టులు మరణించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్ పూర్, కొండగావ్ జిల్లాల భద్రతా బలగాలు పాల్గొన్నాయి. కూంబింగ్ జరుపుతున్న తమ బలగాలకు మావోయి స్టులు తారసపడ్డారని..ఈ సమయంలో

మిగతా 2వ పేజీలో...




# పోతురాజు కాల్వ పునరుద్ధరించాలి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- పోతురాజు కాలువ అభివృద్ధి పేరిట ఖర్చు చేసిన నిధుల పై విచారణ చేపట్టాలి
- పోతురాజు కాలువపై ఆక్రమణలు తొలగించాలి : సమన్వయకర్త బి.ఆర్ గౌస్
- అక్రమ దారుల వేషాలలో నాడు వైసిపి..నేడు టిడిపి...
- నగర కార్పొరేషన్ అధికారుల మౌనప్రదర్శనకు లంచాల లొల్లి..
- అకాల వర్షాలతో ఎప్పుడైనా మనుషుల ప్రాణాలకు ముప్పు...
- ప్రస్తుతం నిర్వాసితులకు పునరావాస కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడిందా..?
- ఒంగోలు నగరవాసులకు వాకింగ్ ట్రక్ పరిశీలనలో పోతురాజు కాలువగట్లు
- పోతురాజు కాలువ పునరుద్ధరణకు పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :**
ఒంగోలులో మురుగునీటి పారుదలకు ప్రధానమైన పోతురాజు కాలువ ఆక్రమణల చెరలో చిక్కింది. అవి కాలువ అభివృద్ధి పనులకు ప్రతిబంధకంగా మారాయి. వీటిని తొలగించలేక యంత్రాంగం మిన్నకుండిపోయింది. ఈ నేపథ్యంలో మళ్లీ కొత్త ఆక్రమణలు ప్రారంభమయ్యాయి. కొందరు ఇళ్ల నిర్మాణాలకు ఉపక్రమించారు. అక్రమ దారులకు నాడు వైసీపీ పెద్దల ఆశీస్సులుండగా, నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పాలకులు

మిగతా 2వ పేజీలో...

# లక్ష కేసులు పెట్టినా భయపడను

## మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడి



**నీలగిరివార్త - హైదరాబాద్ :** ఉద్యోగులను నిలువునా ముంచిన రేవంత్ రెడ్డిని చిత్తుగా ఓడించాలంటూ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు . సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా నని హామీ ఇచ్చిన రేవంత్ క్షణాల్లోనే మాట మార్చా రని పేర్కొన్నారు. గురువారం సిద్ధిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేసీఆర్ను అధికారం నుంచి దించడానికి ఒక గంట అదనంగా పని చేయాలని రేవంత్ ఉద్యో గులను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. మొదటి సంతకంతో రైతుల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారని, రైతులకు రూ.15,000 రైతు భరోసా, రూ.4000 ఆసరా పెన్షన్. రూ.2.500 మహిళలకు ఇస్తామని అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతున్న రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ఎందుకు అమలు చేయడం లేదు ప్రశ్నించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీ ఎందుకు మర్చిపోయావని నిలదీశారు. ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా అంటూ మండిపడ్డారు. వెంటనే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యేలోగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను పిలిచి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అనే పిలుస్తా ఒక కేసు కాదు... లక్ష కేసులు పెట్టినా నీ పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి అని అంటానని వెల్లడించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలో విషాహారం తిని 49 మంది విద్యార్థులు చనిపోవడం బాధాకరమని హరీష్ రావు అన్నారు.

# రీజినల్ రింగు రోడ్డు ఆర్థిక అనుమతులకు వినతి



**నీలగిరివార్త - ఢిల్లీ :** ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రానికి సంబంధించి పలు జాతీయ రహదారులు, ఇతర రహదా రుల వివరాలను అందించి సత్వరం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరా బాద్‌తో అనుసంధానించే ఎన్.హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదా రుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని. ఆ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, అందుకు 2024-25 బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరా బాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పా రు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగ రాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్‌హెచ్- 65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. తెలంగాణలో రెండో పెద్ద నగర మైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని, ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని కోరారు. పర్వత్ మాల ప్రాజెక్ట్ లో యాదాద్రి దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వే లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కలిసిన వారిలో సీఎంతో పాటు పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి , సురేష్ షెట్కర్ , పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ , రాయసాయం రఘురామిరెడ్డి , కడియం కావ్య , ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# కొడంగల్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నీలగిరివార్త - వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం పరిశీలించారు. కొడంగల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిది లో వార్డ్ నెంబర్ 8 నందు ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్ర-స్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

## టీఎస్‌జేయు డిమాండ్.



**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :** ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా జర్నలిస్టు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని టీఎస్జేయు రాష్ట్ర కమిటీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసింది. అలాగే 10 లక్షల రూపాయల ఉచిత జీవితబీమా సదుపాయం కల్పించాలని మంత్రిని కోరింది. అక్రిడేషన్ల కమిటీలు పునరుద్ధరణ చేసి జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, అక్రిడేషన్లతో సంబంధం లేకుండా పథకాలు అందేలా చూడాలని కోరింది. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు క్రాంతి కుమార్ అశోక్ తదితరులు ఉన్నారు. ప్రధాన డిమాండ్లు- చిన్న పత్రికలను తక్షణమే ఎమ్పానెల్‌మెంట్‌లో చేయాలి. సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలి. మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలి. మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలి.

# మంత్రి పదవులు సిక్స్ ఫిక్స్?



- మంత్రుల జాబితా ఇప్పటికే ఖరారు
- ఫైనల్ చేసిన సీఎం, డిప్యూటీ సీఎం
- పోటీపడుతున్న వారి లిస్టు పెద్దదే..
- రాహుల్ చేతిలో మంత్రదండం!
- అధిష్టానానిదే తుది నిర్ణయం

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సహా 11 మంది మంత్రులు ఉన్నారు. సంక్రాంతి లోగా లేదా సంక్రాంతి తర్వాత మరో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రాష్ట్ర మంత్రిమండలిలో చోటు దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి లోగా రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి పదవుల కోసం ఇప్పటికే ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లను సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైనల్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్. మంత్రి పదవుల కోసం ఎంపిక చేసిన ఎమ్మెల్యేల ప్రొఫైల్స్ గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరిస్తారని అంటున్నారు. ఈ వివరాలు చివరగా రాహుల్ గాంధీ కార్యాలయం వద్దకు చేరుతాయని, ఆయన ఆమోదం పొందేవాళ్లకు తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కుతుందని తెలిసింది. అయితే మంత్రి పదవులకు ఎమ్మెల్యేల పేర్లను ఖరారు చేసే సమయంలో సీఎం రేవంత్ సలహాను రాహుల్ గాంధీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరికీ తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కలేదు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నా యి. ఆయా జిల్లాల్లో ఎవరికీ మంత్రి పదవులు దక్కకుంటే లోకల్ బాడీ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి నెగెటివ్ ఫలితాలు వచ్చే ముప్పు ఉంటుంది. అందుకే ఆయా ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలనే పట్టుదలతో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను భర్తీ చేసేందుకూ సీఎం రేవంత్ ముమ్మర కసరత్తు చేస్తున్నారు. సీనియర్లు, దీర్ఘకాలంగా పార్టీలో విధేయంగా పనిచేస్తున్న వారికి ఈ రెండు పోస్టులు తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరికీ తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కలేదు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఆయా జిల్లాల్లో ఎవరికీ మంత్రి పదవులు దక్కకుంటే లోకల్ బాడీ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి నెగెటివ్ ఫలితాలు వచ్చే ముప్పు ఉంటుంది. అందుకే ఆయా ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలనే పట్టుదలతో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను భర్తీ చేసేందుకూ సీఎం రేవంత్ ముమ్మర కసరత్తు చేస్తున్నారు. సీనియర్లు, దీర్ఘకాలంగా పార్టీలో విధేయంగా పనిచేస్తున్న వారికి ఈ రెండు పోస్టులు దక్కుతాయని సమాచారం.

**లిస్టు పెద్దదే?**

మంత్రిపదవులకోసంపోటీపడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల లిస్టు పెద్దదే ఉంది. ఈ జాబితాలో మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సుదర్శన్‌రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్, మల్‌రెడ్డి రంగారెడ్డి, వివేక్ పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవుల కోసం మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వివేక్‌లు ఢిల్లీ స్థాయిలో ఇప్పటికే లాబీయింగ్ నడుపుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**జనవరిలో ఎమ్మెల్సీ పదవులు!**

జనవరి నెలలో దాదాపు 8 ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్‌కు కైవసం కానున్నాయి. వాటిలో కొలువు తీరనున్న నేతల్లోనూ ఒకరిద్దరికి మంత్రి పదవులు దక్కుతాయనే టాక్ వినిపిస్తోంది. షబ్బీర్ అలీ, వహీం ఖురేషీల పేర్లను మంత్రి పదవుల కోసం సీఎం రేవంత్ ప్రతిపాదిస్తారనే ప్రచారం జరుగుతోంది.

# అబ్రకదబ్ర!

**మొదటిపేజీ తరువాయి..**

పలువురు ఎమ్మెల్యేలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంతనాలు జరిపారు.కాగా కొందరు మంత్రి పదవులు పొందుదామని ఢిల్లీకి పయన-మవుతుంటే మరికొందరు అతి త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు పొందాలని, అందుకోసం పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించుకోవడానికి ఢిల్లీకి వెళ్తున్నట్లు సమాచారం. మరి తెలంగాణ కాంగ్రెస్ నేతలు రచిస్తున్న వ్యూహాల్లో ఎవరిది పా-రుతుంది, ఎవరికి వికటిస్తుందో చూడాలి. అయితే మంత్రివర్గ విస్తరణపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశారు. ఎవరికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి అన్న అంశంలో తుది నిర్ణయం పార్టీ హైకమాండే తీసుకుంటుందని తేల్చి చెప్పేశారు.

**మంత్రివర్గ విస్తరణ బాధ్యత హైకమాండ్‌దే.. : భట్టి**

మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణలో ప్రజా పాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. 100% మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత సహజం. హైడ్రాకి ధనిక, పేద అన్న తేడా లేదు. ఎవరు చెరువులను ఆక్రమిం చినా వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నాం. రైతు భరోసాని సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించాం. రైతులకు ఇచ్చే బోనస్ రైతు భరోసా,రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుంది.

**అసెంబ్లీ సమావేశాలకు నిబంధన లేదు..**

అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో ? 64 వేల కోట్ల అసలు వడ్డీలు కట్టాం. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి ? 6,400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే 64 వేల కోట్లు కట్టాల్సి వచ్చింది. మా ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డాం. పదేళ్ల తరువాత హాస్టల్స్ కి ఇచ్చే డైట్ చార్జీలు పెంచాం.డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్ లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తాం. గత పాలన కంటే మెరుగైన పాలన అందిస్తున్నాం" అని వివరించారు.

**రేవంత్ చేతిలో మంత్రి పదవుల జాబితా?**

పదవులు పొందడం కోసం పలువురు ఎమ్మెల్యేలు, ఆశావాహులు ఢిల్లీకి వెళ్తున్న క్రమంలో మరో చర్చ కూడా జోరుగా సాగుతోంది. వీరు ఎంత ప్రయత్నించినా ఇప్పటికే సీఎం రేవంత్ చేతికి కొందరు అభ్యర్థుల పేర్లు వెళ్లాయని, వాటిని పరిశీలించిన తర్వాతనే పార్టీ హైకమాండ్ మంత్రి వర్గ విస్తరణపై ఒక క్లారిటీ ఇవ్వనుందని టాక్ నడుస్తోంది. దీంతో ఇప్పుడు సీఎం చేతిలో ఉన్న జాబితాలో ఎవరెవరి పేర్లు ఉన్నాయా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారగా తన పేరు ఉందా లేదా అనేది తెలుసుకోవడం కోసం తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల్లో తహతహలాడుతున్నారు. మరి మంత్రి పదవులు, ఎమ్మెల్సీ టికెట్లు ఎవరెవరిని వరిస్తాయో చూడాలి. ఎవరి వ్యూహం ఎంతవరకు ఫలిస్తోందో?

# పోతురాజు కాల్వ పునరుద్ధరించాలి

**మొదటిపేజీ తరువాయి..**



కొందరు లోగడ ఆదేశాలతో కార్పొరేషన్ అధి కారులు అనుమతులిచ్చారని బహిరంగంగానే చెప్పడం వారి బరితెగింపును తెలియజేస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే కాలువ అభివృద్ధి పనులు ముందుకు సాగక సమీపంలోని కాల నీలకు ముంపు బెడద మరింత అధికమయ్యే ప్రమాదం పొంచి ఉందన్ని,తక్షణమే పోతు రాజు కాలువ నిర్వాహితులకు ప్రత్యామ్నా యంగా ప్రభుత్వ నివాసిత స్థలాలను కేటాయించి,పోతురాజు కాల్వ పునరుద్ధరణతో పాటుగా నగరవాసులకు వ్యాయామం వాకిం గ్ ట్రాక్కులను ఏర్పాటు చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ ఒంగోలు సమన్వయకర్త రమేష్ బాబు(బి.ఆర్ గౌస్) ఎన్డీఏ కూటమి ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో భాగంగానే గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమన్వయకర్త రమేష్ బాబు కాంగ్రెస్ శ్రేణులతో విస్తృత పరిశీలనకు పోతు రాజు కాలువ సందర్శించడం జరిగింది.అనం తరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఒంగోలు సమన్వయకర్త మాట్లాడుతూ పోతురాజు కాలువ అభివృద్ధి పేరిట జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలం టూ, పోతురాజు కాల్వ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అలాగే పోతు రాజు కాలువ ఆధునికరణకు నిధులు మం జూరు చేసి వెంటనే కాలువ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త గౌస్ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులో పోతురాజు కాలువ రోడ్డుకు ఇరువైపులా పేరు కుపోయిన చెత్త మధ్యలో కూర్చొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనకు దిగారు.ఒంగోలు నగరంలోని మురుగునీరు బయటకు వెళ్ళటా నికి ఉన్న రెండు మార్గాలలో పోతురాజు కాలువ ప్రధానమైనదని,ఒకప్పుడు ఒంగోలు నగరానికి ఉత్తరం వైపు ఉన్న ప్రాంతాల మురుగునీరు బయటకు వెళ్ళటానికి ప్రధాన కాలువగా పోతురాజు కాలవ ఉందని,అయితే కాలానుగుణంగా పెరిగిన జనాభా కారణంగా పోతురాజు కాలువ ఒంగోలు మధ్యలోకి వచ్చిందని,దాదాపు 40 కాలనీలలో ఐదువేల మంది కుటుంబాలు పోతురాజు కాలు చుట్టు పక్కల నివసిస్తున్నారని, వేసవి కాలం వస్తే తీవ్రమైన దుర్గంధంతో,చలికాలం వస్తే దోమలు బెడదతో,డెంగ్యూ మలేరియా వంటి రోగాలతో బాధపడుతున్నారని అదేవిధంగా వర్షాకాలం వస్తే దాదాపు 5 వేల ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి తీవ్రమైన ముంపుకు గుర వుతున్నారని,దాదాపు 30 శాతం నగరం ముంపుకు గురవుతుందని,శ్రీనివాస థియేటర్ రోడ్డు బలరాం కాలనీ మధ్యలో పోతురాజు కాలపై ఉందా బ్రిడ్జి పై రైలింగ్ లేక జనాలకు పడుతున్నారని,పోతురాజు కాలవను ఎన్నికల హామీగా ఎన్నికల సమయంలో ఉపయోగిం చుకోవటం నాయకులకు పరిపాటిగా మారిం దని,గత టిడిపి ప్రభుత్వంలో 100 కోట్లు అంచనా వేయగా 72 కోట్లకు నిధులు మం జూరు చేశారని,గతంలో వచ్చిన వైసీపీ ప్రభు త్వం రివర్స్ టెండరింగ్ పేరుతో 66 కోట్లకు టెండర్ ఖరారు చేసిందని, కాంట్రాక్టర్ పను లు మొదలుపెట్టి కనీసం పూడిక తీయకుండా ముఖం చాటేశారని, ఒంగోలు నగరంలో ఐదు కిలోమీటర్ల పాటు ఉన్నటువంటి పోతు రాజు కాలువ చెట్లతో నిండిపోయి అడవిని తలపిస్తుందని, వంద మీటర్ల వెడల్పు ఉండవలసిన కాలువ నిడివి ఆక్రమణలతో, చెత్తతో 30 మీటర్లకు కూచించుకుపోయిం దని, ప్రజలు పోతురాజు కాలువను చెత్తతో నింపుతూ,పోతురాజు కాలువ పరిసరాలు డంపింగ్ యార్డ్ ను తలపిస్తుంటే,నగరపాలక సంస్థ అధికారులు కనీసం చెత్త తీయటానికి కూడా ప్రయత్నం చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే గత ప్రభుత్వం హయాంలో పోతురాజు కాలువ అభివృద్ధి విషయంలో 42 కోట్లు అవినీతి జరి గిందని చెప్పి ఆరోపిస్తున్నారని,అదే నిజమైతే వెంటనే ఈ విషయంపై విచారణ జరిపి సదరు కాంట్రాక్టర్ పై,వారిని ప్రోత్సహించిన వారిపై కేసును నమోదు చేసి,ప్రభుత్వ ప్రజా ధనాన్ని వారి నుండి వసూలు చేయాలని, గతంలో ఉన్న టెండర్ను రద్దుచేసి పోతురాజు కాలువ అభివృద్ధికి నిధులు కేటాయించి వెంటనే పోతురాజు కాలువ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని కోరారు.ప్రభుత్వం త్వరిత గతిన స్పందించి వెంటనే చర్యలు చేపట్టక పోతే పోతురాజు కాలువ పక్కన ఉన్నటువంటి ఐదు వేలమంది కుటుంబాలతో నిరసన కార్య క్రమాలకు దిగుతామని గౌస్ హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ర-సూల్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి,జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరా శ్రీనివాసరావు,ఒంగోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రవుఫ్,కరీం బేగ్, యువజన కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు రాయపాటి గిడి యన్, కాంగ్రెస్ నాయకులు బుట్టి జోసెఫ్,షేక్ మస్తాన్ వలి,దంటుప్రోలు ప్రసాద్,షేక్ కరీం బాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లెక్కలు బోగస్!

**మొదటిపేజీ తరువాయి..**

సర్కారు విడు దల చేసిన శ్వేతపత్రం అబద్ధాల కర పత్రమని ఆర్బీఐ రిపోర్టుతో తేటతెల్ల మైందన్నారు. అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అవే అబ ద్ధాలను ప్రచారం చేస్తూ కాలం గడు పుతోందని దుయ్యబట్టారు.

**ఇకనైనా దుష్ప్రచారం మానుకోవాలి.**

సంపదను సృష్టించడం, దాన్ని రెట్టింపు చేయడం ఎలాగో దేశానికే చెప్పింది నాటి సీఎం కేసీఆర్ అని హరీశ్ రావు పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రతి రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని ఆర్బీఐ విడుదల చేసిన 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2024' నివే దికలోని గణాంకాలు కండ్లకు కట్టినట్టు చెప్తున్నాయని వివ రించారు. జీఎస్టీపీ, తలసరి ఆదాయం, విద్యుత్తు, సాగు విస్తీర్ణం, వ్యవసాయం, అటవీ విస్తీర్ణం, మూలధన వ్యయం, ఉపాధి అవకాశాలు ఇలా అన్నింటా తెలంగాణ రికార్డు సృష్టించి అభివృద్ధికి అర్థమేంటో చెప్పిందని తెలిపారు. కేసీఆర్ ఘనతకు, తెలంగాణ పదేళ్ల అభివృద్ధికి ఇంతకు మించిన తార్కాణం ఇంకేం ఉంటుంది? అని వ్యాఖ్యానిం చారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంపై దుష్ప్రచా రాలు మానుకోవాలని అన్నారు, ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# ఫస్ట్ టైం!

**మొదటిపేజీ తరువాయి..**

నితిన్ గడ్కరీతో సీఎం సమావేశం అయ్యారు. రేపు కాంగ్రెస్ అధిష్టానంతో కలిసే అవకాశం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించిన రాష్ట్ర ప్రగతిపై ఆయన కాంగ్రెస్ అధిష్ఠానానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

**మొదటిపేజీ తరువాయి..**

ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభ మయ్యాయని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 22న కోంటా పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మరణిం చారు. ఈ నెల 8న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఓ మావోయిస్టు మరణించారు.

# జమిలికి సై!

**మొదటిపేజీ తరువాయి..**

నేతృత్వంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన నివేదికకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. దీనికి కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబర-ంలోనే పచ్చజెండా ఊపింది. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర కేబినెట్ జమిలి బిల్లుకు ఆమోదం తెలిపింది.

# లగచర్ల రైతుకు 'చేతి' సంకెళ్లు!

**మొదటిపేజీ తరువాయి..**

వారికి గుండె సంబంధిత ఇబ్బంది ఉంటే రాజ్యాంగ వ్యతిరేకంగా సంకెళ్లు వేసి హింసించడం న్యాయ మా అని సీఎం రేవంత్ రెడ్డిని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. వారికి జైళ్లలో కనీస వైద్యం ఎందుకు ఇవ్వట్లేదు? ఇంకా ఎన్నిరోజులు వారికీ బెయిల్ రాకుండా అడ్డుకుంటారు? అని నిలదీశారు. మా భూములు మాకే అన్న పాపానికి వారిని చంపు తారా అని మండిపడ్డారు. హీర్యా నాయక్ కుటుంబ సభ్యులను చూడనివ్వరా? పరామర్శకూడా చేయని వ్వరా? అని అడిగారు. న్యాయం కోరిన వికారాబాద్ సీనియర్ న్యాయవాది రాంచందర్‌పై దురుసుగా ప్రవర్తించడం కూడా హక్కుల ఉల్లంఘనే అని స్పష్టం చేశారు. గుండె సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న హీర్యా నాయక్‌కు నిమ్స్‌లో చికిత్స చేయించాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనే అని ప్రభుత్వం ఆధిపత్య అహంకారంతో చేస్తున్న నేరం అని విమర్శించారు.ఇదేమి ప్రజా పాలన? ఇదేమి పోలీస్ రాజ్యం? అని మండిపడ్డారు.

# ఓబీసీలకు న్యాయం చేయకపోవడం విచారకరం

## ఎంపీ రవిచంద్ర

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా అన్ని రంగాలలో మనకు అన్యాయమే జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.మోడీ ప్రధాని పదవి చేపట్టి 11సంవత్సరాలు పూర్తైన కూడా కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం, చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించకపోవడం బాధాకరమన్నారు.ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యాన ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం సదస్సు జరిగింది. కులగణనను దేశవ్యాప్తంగా వెంటనే చేపట్టాలి, చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలంటూ ఏర్పాటు చేసిన సదస్సుకు ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజర-య్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.సదస్సులో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, జనాభాలో 60శాతానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.దేశవ్యాప్తంగా జనగణన త్వరలో మొదలుకానున్నందున,ఇందులో కులగణనను కూడా ఒక అంశంగా చేపట్టి అన్ని కులాల జనాభా మొత్తాన్ని తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తద్వారా వచ్చే ఎన్నికల నుంచి చట్టసభలలో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలవ్వడానికి వీలవుతుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా కులగణన చేపట్టకుండా, ఓబీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించకుండా మహిళా రిజర్వేషన్స్ అమలు పర్చడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.చట్టసభల్లో మహిళ,ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ రాష్ట్రం ఏర్పాటైన మొదట్లోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ మంత్రిమండలిలో ఏడాదిగా ఖాళీగా ఉన్న 6 స్థానాల భర్తీ సందర్భంగా బీసీలకు ప్రాధాన్యతనివ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.




printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

## నూతన మొబైల్ షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ కూడలి లోని నూతన సబ్ మొబైల్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక,బుట్టా శివ నీలకంఠ .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, కొమ్ము రాజశేఖర్, గడ్డం నారాయణ రెడ్డి , ముగుతి విరుపాక్షి రెడ్డి , కౌన్సిలర్లు, కామార్తి నాగేశప్ప,యం.కె శివప్రసాద్,మహబూబ్ బేగ్, కొట్టేకల్ లక్ష్మన్న, బసిరెడ్డి, నాగార్జున్ రెడ్డి, సయ్యద్ ఫయాజ్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ, తాజా మాజీ సర్పంచ్ అల్లుడి పెళ్లికి హాజరైన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 11:

మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండల కేంద్రంలోని తాజా మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ నోముల సవిత, శ్రీకాంత్ అల్లుడు పెళ్లి తన ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ పెళ్లికి హాజరైన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కొందరు నాయకులతో వచ్చి కళ్యానోత్సవంలో పాల్గొని వారికి తలంబ్రాలు చల్లి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ పెళ్లి కార్యక్రమానికి హాజరైన నాతోటి మిత్రులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.పులిగిల నారాయణ, బోయిని దుర్గేష్, వరాల శ్రీకాంత్,పాపన్నపేట శ్రీనివాస్,స్వరూప,దేవ గౌడ్,పోశెట్టి పరశురాం గౌడ్,లక్కరసు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మహా సభలను విజయవంతం చేద్దాం

**పరిగి మండల అధ్యక్షులు దశరథ్**

**మండల అధికారి ఎం గోపాల్**




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పి ఎస్ యు టి ఎఫ్ వికారాబాద్ జిల్లా మహాసభలను కే ఏ ఆర్ ఫంక్షన్ హాల్ పరిగిలో నిర్వహిస్తున్నందున మండలం లోని మేధావులు విద్యావంతులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పరిగి మండల అధ్యక్షులు దశరథ అన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎం.గోపాల్ , ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ నెంబర్ వన్ పాఠశాల యందు మహా సభల గోడ పత్రికను విడుదల చెయ్యడం జరిగింది. టీఎస్ యుటిఎఫ్ సంగం నిరంతరం విద్యారంగ పురోభివృద్ధికి,ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ ఉంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మహాసభల కన్వీనర్ కె.వెంకటయ్య, కోశాధికారి బి.భిచయ్య,జైపాల్, ఎల్.రాములు, బుగ్గయ్య,హన్మంతు, మొగులయ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ చేనేత వస్త్రములు, హస్తకళల పండుగ స్పెషల్





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 12:

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలోని జీకేఆర్ గార్డెన్లో చేనేత హస్తకాల హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ ,చేనేత వస్త్రంలో హస్తకళలు అతి తక్కువ ధరలకు అమ్మబడునని చేనేత హస్తకళ మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ దొరకని చేనేత వస్త్రములు మా షాపింగ్ మాల్ లో దొరుకునని ఆయన అన్నారు.గద్వాల్ శారీస్,బెంగాలీ,చెందేరి,ఢిల్లీ, ప్రొద్దుటూరు,మంగళగిరి, కలంకారి శారీస్,డ్రెస్ మెటీరియల్స్,బెడ్ షీట్స్, లుంగీలు,పొందూరు శారీస్, పోచంపల్లి బెడ్ షీట్స్,పట్టు సారీస్, బెనారస్ కోటా శారీస్, ఢిల్లీ కట్ వర్క్స్, బాంబే రెడ్మేట్స్,లాంటి చేనేత వస్త్రములు అతి తక్కువ ధరలో అమ్మబడునని ఆయన తెలిపారు. అలాగే(హస్తకళలు) కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాదు నుండి ముత్యాలు ఖాది, గ్రామోద్యోగ, ఆయుర్వేద ఔషధాలు, లెదర్ బ్యాగులు,జ్యూట్ బ్యాగులు, మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్, షరాన్ పూర్ వుడెన్ లాకర్స్, బ్లాక్ మెటల్,బ్రాస్, వైట్ మెటల్స్, ఎన్నో మరెన్నో రక రకాల పట్టు చేనేత హస్తకళ వస్తువులు చాలా అతి తక్కువ ధరకే మావద్ద లభించును అని మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. ఇలాంటి చేనేత హస్తకళ తయారు చేసిన వస్తువులు ఎక్కడ కూడా దొరకవు అని ఆయన అన్నారు.

## అయోమయంలో తెలంగాణ రైతాంగం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం కోల్పోతున్న తెలంగాణ ప్రజలు**

**రైతులకు రుణ మాఫీ ఎటుపాయె**

**రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కుమ్మరి మహేష్**



షాద్ నగర్ నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రత్యేకమై హామీ రైతు రుణమాఫీ. ఏకకాలంలో 2 లక్షల వరకు మాఫీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఏకకాలంలో మాఫీ చేయడం అన్న మాటను పక్కన పెడితే, విడతలవారీగా చేస్తున్న రైతు రుణమాఫీ కూడా పేదలకు కావడం లేదు. గత వారం రోజుల కిందట పాలమూరు బహిరంగ సభలో కొన్ని కారణాలవల్ల రైతులకు రుణమాఫీ కాని వారికి రెండు లక్షల వరకు చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి బ్యాంకు వారు రైతులపేర్లను మాత్రమే చూపించి ఇప్పటివరకు బ్యాంకులో రుణమాఫీ డబ్బులు జమకలేదు. రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతూ ఎన్ని రోజులు గడుపుతారు. రైతులు ఆందోళన చెందుతున్నారు. దయచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని దృష్టిలో పెట్టుకొని అతి త్వరలో రైతులకు రుణమాఫీ డబ్బులు బ్యాంకులో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు 2500 రాపాయలు మరియు విద్యార్థులకు స్కూటీలు మరియు కొత్తగా పెళ్లయిన వారికి లక్ష రూపాయల మరియు తులం బంగారం అమలు చేసి ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చగలరని కేశంపేట భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కుమ్మరి మహేష్ డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టుల పై దాడి చేయడం సరైన పద్ధతి కాదు

**సినీ నటుడు మోహన్ బాబుపై కఠిన చర్యలు వెంటనే తీసుకోవా**

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కు వినతి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్లి**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

: న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సరైన పద్ధతి కాదని టీయూడబ్ల్యూజే (ఐజేయు)
జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ అన్నారు. గత మూడు రోజుల క్రితం సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టుల పై దాడి చేయటాన్ని వ్యతిరేకిస్తూ, మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని కోరుతూ గురువారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ను ఆయన ఛాంబర్ లో కలిసి టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యూస్ కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టు లపై మోహన్ బాబు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కుటుంబ ఇంటి పంచాయతీ ఏమైనా ఉంటే ఇంట్లోనే పంచాయతీ చేసుకోవాలని బయటకు వచ్చి పంచాయతీ పెడితే తప్పక న్యూస్ కవర్ చేస్తారని, న్యూస్ కవర్ కు వచ్చిన వారి పై దాడి చేసి మోహన్ బాబు విలువలు పోగొట్టుకున్నారన్నారు. మోహన్ బాబు పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున్న నిరసనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.వైద్యనాథ్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు గిరీష్ స్వామి, జిల్లా కోశాధికారి కె. రాఘవేందర్, నాయకులు అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో 95% సమగ్ర కుటుంబ సర్వే పూర్తి

**మిగిలిన వారు కూడా సర్వేకు సహకరించాలి**

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..**


నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు సర్వేకు సహకరించి, సర్వే చేయించుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు కుల గణన సమగ్ర సర్వేలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది.. చైర్ పర్సన్ ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు స్వయంగా తమ కుటుంబ సమగ్ర వివరాలను వ్రాయడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సర్వే తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ లో ఇప్పటికే దాదాపు 95% పూర్తి అయింది అన్నారు. కొందరు అక్కడక్కడ ఇండ్లకు తాళం ఉండడం, అందుబాటులో లేకపోవడంతో మిస్ అయ్యారని అధికారులు చెబుతున్నారు. వారు కూడా సర్వేలో పాల్గొని, ఎన్యుమరేటర్లకు సహకరించాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో రాబోయే సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకిర్ అహ్మద్, ఏఈ అనిల్, ఆర్వో కృపాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏసు, పట్టణ సమన్వయ అధికారి వెంకటేష్, ఆర్ఐ లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్లు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ప్రీతిక, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ముకుంద, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



## మెదక్ పట్టణ ట్రాఫిక్ను నియంత్రిస్తున్న కొండ ముచ్చు( కొండేగా)






నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 12:

మెదక్ పట్టణములోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ బాక్సులో ట్రాఫిక్ సిబ్బంది కూర్చుండే సీటుపై కొండ ముచ్చు (కొండెంగా) కూర్చొని ట్రాఫిక్ బాక్స్ లో ఉంటూ రోడ్డుపై వెళ్లే ట్రాఫిక్ ను నియంత్రస్తుంది ఇదేమిటి ట్రాఫిక్ పోలీసులు వుండగా కొండ ముచ్చు విధి నిర్వహణ లో వుండడం ఏమిటి అని ప్రజలు నవ్వుతూ అనుకుంటు వెళ్ళిపోతున్నారు.కానీ రోజు కొండ ముచ్చులు పట్టణము లోని బస్సు డిపో,హెడ్ పోస్ట్ ఆఫీస్ బాక్స్ లో డ్యూటీ కానిస్టేబుల్ కూర్చుండే సీటుపై కొండముచ్చు(కొండెంగా) కూర్చోవడంతో రోడ్లపై వెళ్లే పబ్లిక్ ను అటువైపు ఇటువైపు చూస్తూ రైట్ రైట్ అంటున్నా య్.భలే వున్నాయి కొండముచ్చులు అంటూ రోడ్డుపై వెళ్లే ట్రాఫికర్స్ ముచ్చట పడుతున్నారు.

## నూతన గృహా ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్ నగర్ నీలగిరి వార్త

కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దుర్గం యాదయ్య గృహా ప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. వారితో పాటు పీఎసీఎస్ చైర్మన్ జగదీష్, మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి నాయకులు నవీన్, జమాల్, సాజిద్, రామకృష్ణ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల పై సమావేశం





అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (డిసెంబర్12):

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల పై హయత్ నగర్ లోని ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఎంపిడివో యు. శ్రీవాణి, రాజకీయ పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆయా పార్టీల ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, పిఆర్ ఏఈ జి. ఇంద్రసేనా రెడ్డి ,ఎంపివో మధుసూదానా చారి,మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



నీలగిరి వార్త (డిసెంబర్12):

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అయ్యాప్ప ఆలయంలో ఈనెల18 వ తేదీన మహా పడిపూజ మహొత్సవం ఉన్నందున గుడివద్ద పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పడిపూజ అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే ఎల్లారెడ్డి మండలంలోని ప్రజలందరు ఇట్టి కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అయ్యప్ప అనుగ్రహానికి పొందాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి మరియు కోశాధికారి మురళీ కృష్ణ , ప్యాలాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం కృషి తో ఎదగాలి

**వ్యాపార రంగంలో రాణించాలి**

**సూర్యాపేట డిఎస్పి రవి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
యువత స్వయం కృషి తో ఎదగాలని, వ్యాపారంగంలో రాణించాలని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. గురువారం నాడు విద్యానగర్ బ్లూసి చౌరస్తా లో సుబ్బమ్మ పికిల్స్ సంప్రదాయ పచ్చళ్లు, పొడులు స్వచ్ఛమైన నెయ్యి విక్రయాల షోరూం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ కు చెందిన యువకులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు నల్గొండ పట్టణంలో పికిల్స్ వ్యాపారం ప్రారంభించి, తమ మూడవ బ్రాంచ్ ను సూర్యాపేట లో ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు మాట్లాడుతూ తాము 2021 లో నల్గొండ లో సుబ్బమ్మ పికిల్స్, కారంపొడుల మొదటి బ్రాంచ్ ప్రారంభించి, రెండవ బ్రాంచ్ కూడ నల్గొండ లో మరియు తమ మూడవ బ్రాంచ్ సూర్యాపేట విద్యానగర్ నందు ప్రారంభించినట్లు చెప్పారు. తమ వద్ద నాణ్యమైన, రుచిగల రోటి పచ్చళ్ళు, నెయ్యి, కారం పొడులు, కొబ్బరి పొడి, చిట్ల పొడి, కరివేపాకు కారం, అప్పడాలు, లభిస్తాయని తెలిపారు. చికెన్, గోంగూర చికెన్, మటన్ గోంగూర మటన్, చేపలు, రొయ్యల పచ్చళ్లు తమ ప్రత్యేకత అన్నారు. తాము వివిధ రకాల కూరగాయలతో తయారు చేసిన పచ్చళ్లను వినియోగదారులకు అందుబాటు ధరలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, పసునూరి దినేష్ బాబు, విజయ కృష్ణ, సందీప్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా (ఎన్యుజెఐ) ఆధ్వర్యంలో వేములవాడ ఆర్డీవోకు వినతిపత్రం ..

**జర్నలిస్టులపైన సినీ నటుడు మోహన్ బాబు వారి అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము ..**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ కు వినతిపత్రం సమర్పించిన వేములవాడ ఎన్యుజె ఐ ప్రెస్ క్లబ్ సభ్యులు సినీ నటుడు మోహన్ బాబు యొక్క కుటుంబ కలహాలకు సంబంధించిన వార్తను కవరేజ్ చేయుటకు వెళ్లిన పాత్రికేయులపైన మోహన్ బాబు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. పాత్రికేయులపైన దాడి చేయడం సరైంది కాదని దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపైన చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలని విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా (ఎన్యుజెఐ) ఆధ్వర్యంలో డిమాండ్..చేస్తున్నాం వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు కోడం కనకయ్య ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ గున్నాల నరేష్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ కోశాధికారి మహేష్ సంయుక్త కార్యదర్శి చిలుక దేవదాస్ సహాయ కార్యదర్శి కోడం సురేష్ ప్రచార కార్యదర్శి చిలుక బాబు తాటిపెల్లి నరసింహస్వామి రాంకిషన్ సంతోష్ ప్రవీణ్ గణేష్ వేణు రమేష్ సుల్తాన్ హరీష్ మల్లేష్ మరియు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు పై అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ సమీక్ష.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



**వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి**



వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం లో నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలతో కలిసి రాజేశ్వర్ వేములవాడ ఆర్డీఓ సమావేశాన్ని నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల టీచర్స్ మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమం పై నియోజకవర్గం స్థాయిలో సమీక్ష నిర్వహించారు ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ఈనెల 9 న ముగిసిందని ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా పట్టభద్రులు టీచర్స్ నమోదు చేసుకున్న వారి ఓటరు జాబితా డిసెంబర్ 30 న ప్రకటించబడునని ఆర్డీఓ తెలిపారు అలాగే స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు తుది జాబితా జనవరి నెల 6న ప్రకటించడం జరుగునన్నారు మళ్ళీ జనవరి 6 వ తేది తదుపరి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమము జరుగునని ఆర్డీఓ తెలిపారు.ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానందరావు కాంగ్రెస్ పోలాస నరేందర్ బిఆర్ఎస్ పిన్నింటి హన్మాండ్లు బిజెపి రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ లు పాల్గొన్నారు.

## సన్ షైన్ గ్లోబల్ స్కూల్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

లిశేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ వారు నిర్వహించిన "ఖేల్ మహోత్సవ్" 2024 కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, హెూప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు

అనంతరం ఒలింపిక్ జ్యోతి ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్ షైన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు పలు పోటిల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు కార్పొరేటర్ మెడల్స్ వేసి షీల్డ్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఫిట్నెస్ పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన "ఖేల్ మహోత్సవ్" లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇందుకు ముందుకొచ్చిన నిర్వాహకులను అభినందించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు.




శేరిలింగంపల్లి లోని అన్ని స్కూల్స్ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటుచేసి ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ రాధిక, టీచర్స్ చిన్మయి, వాణి, ఉష, చంద్రశేఖర్, సరిత మరియు విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.లి

## శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తేదీ: 13-12-2024 శుక్రవారం మధ్యాహ్నం 02:00 గంటలకు పాపిరెడ్డి నగర్ లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మధ్యాహ్నం 02:15 గంటలకు రాజీవ్ గృహకల్ప లో రూ. 40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మధ్యాహ్నం 02:30 గంటలకు నెహ్రూ నగర్ లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులకు మధ్యాహ్నం 03:00 గంటలకు మస్జీద్ బండ జెడ్ పి హెచ్ ఎస్. పాఠశాల నుండి సైబర్ మీడోస్ వరకు రూ. 63 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పైన పేర్కొనబడిన విధంగా శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అభివృద్ధి పనుల కార్యక్రమాలకు శంకు స్థాపన చేయనున్నారు. కావున డివిజన్ లోగల సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు తదితర కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనగలరని మనవి.లిచేశారు.



## కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్**

ఎల్బీనగర్ నీలగిరి వార్ (డిసెంబర్ 12):
కల్లు గీత వృత్తి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కల్లు గీత కార్మికులు ప్రమాదంలో ఉన్నారని ప్రమాద నివారణకు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీ కిట్టులు 10వేలు మాత్రమే పంపిణి చేశారని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం ఎల్ బి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికుల బహిరంగ సభలో గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 90లక్షల రుపాయలను ఎక్స్ గ్రేసియాను విడుదల చేస్తానని చెప్పడం చాలా సంతోషం అన్నారు. నెక్లస్ రోడ్ లోని నీరా కేఫ్ నందనంలోని నీరా ప్రాజెక్టును స్వాదీనం చేసుకొని వాటిని టాడి కార్పొరేషన్ ద్వారా నిధులను కెటాయించి కల్లు గీతా కార్మికులకు కార్పోరేషన్ను ఏర్పాటు చేసి దానికి సభ్యులను నియమించి కార్పొరేషన్ ద్వారా గీత కార్మికుల సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరుతున్నా ను. తద్వారా గీతా కార్మికుల ఉపాధి మెరుగుపరుస్తుందని అన్నారు.గత ప్రభుత్వంలో కులాల వారిగా విడదీసి కులాలో వైషమ్యాలు స్రుష్టించారని అన్నారు. గీతా వ్రుత్తిని నిర్లక్ష్యం చేశారని మూసి నది పరివాహక ప్రాంతంలో కల్లు కలుషితమైనదని తల్లి చేసిన మేలు కల్లు చేస్తుందనే గీతన్నల నమ్మకం అలాంటిది.అలాంటి వ్రుత్తిని టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం మూలంగా గీత కార్మికులు చెట్టు పైనుండి పడి చనిపోయారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి టాపర్ ద్వారా ఆర్దిక సహాయం అందించి ఆయా గీత కార్మికుల కుటుంబాలను ఆదుకున్నవారు అవుతారు.ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలను పునరుద్ధరించాలని టాడి టాపర్లకు ద్విచక్రవాహనాలు అందించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి క్రష్ణా రావు గీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు సమిక్షించి ప్రమాదం అంచులో ఉన్న వ్రుత్తి కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల అంజయ్య మల్లెబోయిన రమేష్ గౌడ్ శోబన్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం పరిశీలించారు. కొడంగల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధి లో వార్డ్ నెంబర్ 8 నందు ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు.

పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## 14న జాతీయ మెగా లోక్ అదాలత్

**జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఈనెల 14న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.రాజీమార్గం రాజమార్గం.సమయాన్ని డబ్బులను ఆదా చేసుకోవాలి.కక్షకారుణ్యాలతో ఏమీసాధించలేము.రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు. జిల్లా ఎస్పి శ్రీమతి సింధు శర్మ తేదీ: 14-12-2024 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని ఎస్పీ మేడమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇందూరు రమేష్ కుమార్ గౌడ్. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇందూరు రమేష్ కుమార్ గౌడ్ తెలిపారు . ప్రభుత్వం వారి న్యాయపరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి. రాజేశ్ సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి షీ టీం పై అవాహన కార్యక్రమం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల యందు మరియు గ్రామంలో కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీ టీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించనైనది. షీ టీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు టి-సేఫ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలుపడం జరిగింది. మరియు మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి షి టీం సభ్యులు ప్రవీణ, పి.ఎస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, ప్రభాకర్ శేషారావు సాయిలు విద్యార్థిని విద్యార్టులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
పాల్వంచ : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు డిసెంబర్ 16 వ తేదీ వరకు పొడిగించబడినట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి.భాస్కర్ రావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియ చేసినారు. చదువుపై ఆసక్తి ఉండి మధ్యలో మానేసిన వారు, ప్రమోషన్స్ పొందగోరే వారు, గృహిణి లు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. అడ్మిషన్స్ పొందిన లెర్నర్స్ కు ఏప్రిల్ లేదా మే నెలలో పరీక్షలు నిర్వహించబడతాయని, ఆదివారము మరియు ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కేవలం ఐదు సబ్జెక్ట్స్ తో పదవ తరగతి లేదా ఇంటర్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలియజేసినారు. మరిన్ని వివరాలకు 9866806532 నెంబర్ ను సంప్రదించాలని కోరినారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం

దేవరకొండ మండల పట్టణ స్థాయి కబడ్డీ కోకో పోటీలకు విజేతలకు బహుమతులు అందజేత

ఉద్యోగ అవకాశాల కోసం క్రీడలను ఎంచుకోవాలి

క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని తో పాటు మానసిక ప్రశాంతత

విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత

క్రీడల పట్ల ఆసక్తిని కలిగించే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలి





దేవరకొండ నీలగిరి వార్త

క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తుతోపాటు మానసిక ప్రశాంతత శారీరక దారుఢ్యం పెంపొందించుకునే అవకాశం ఉంటుందని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీడీవో డానియల్, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ ,దేవరకొండ హెచ్ ఎస్ ఓ నరసింహులు, అన్నారు. 2024 సీఎం కప్ ఆటల పోటీల విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దేవరకొండ ఎంపీడీవో డేనియల్ వ్యవహరించగా హాజరైన మున్సిపల్ చైర్మన్ ఎంఈఓ సిఐ లు మాట్లాడుతూ చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ , ఎస్సై కోటేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు శానిటరీ ఇన్స్పెక్టర్ ఇరిగి శంకర్ మేనేజర్ రాకేష్ ఉపాధ్యాయులు ఆబిద్ అలీ, కర్నాటి పాండరీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు రంగా నాయక్, విజయ ,విజయలక్ష్మి, శివ ,సైదులు, రవీందర్ రెడ్డి ,సంతోష్, రామచందర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో లబ్ధిదారుల సమాచారాన్ని పక్కగా సేకరించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో లబ్ధిదారుల సమాచారాన్ని పక్కగా సేకరించి యాప్ లో పొందూపరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాలు ఫోటో లను సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరాచాలని తెలిపారు. సర్వేకు ఒకరోజు ముందు ఆ గ్రామంలో చాటింపు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన

350 మందికి ఉచితంగా పరీక్షలు మందులు అందజేత

30 మందికి కంటి శాస్త్ర చికిత్సకు గుర్తింపు

అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా మందులు అందజేత

గతమెన్నడులేని విధంగా భారీ సంఖ్యలో విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

మరిన్ని శిబిరాలు నిర్వహిస్తాం

పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కళ్యాణమండపంలో లయన్ నీల రవికుమార్ జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్ యశోద ఆసుపత్రి వారిచే లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ నిర్వహించినట్లు ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు వెలకట్టలేనివని ఉచితంగా పేదవారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించి మందులు అందించడం అభినందనీయమని తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో 350 మంది ఉచితంగా గుండె ఆర్తో ఈసీజీ షుగర్ బిపి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని తెలిపారు. 30 మందిని కంటిశాస్త్ర చికిత్సకు గుర్తించి ఈనెల 26న సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా చికిత్సను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య , ఎం .జె .ఎఫ్ గాజులరాజేష్ , చీదేళ్ళవెంకటేశ్వర్లు , వనం శ్రీను , నీల రవికుమార్ , కుంచకూరి లక్ష్మణ్, నీల బుచ్చయ్య, కర్నాటి గోవర్ధన్ , దాచేపల్లి రాధాకృష్ణ, కర్నాటి పురుషోత్తం, తిప్పర్తి రుక్మారెడ్డి, లక్మారపు మల్లయ్య, దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, నారాయణ సింగ్, నల్లమాద నారాయణరెడ్డి, గూడెల్లి రమేష్, హరి, నీలా పాండరయ్య, దినేష్, బెజవాడ నరేందర్, చేరుపెల్లి జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీల రవికుమార్ జన్మదిన వేడుకలు

నీల రవి కుమారును సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్టు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ

కొండ భీమనపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బార్ అసోసియేషన్అధ్యక్షులు గాజుల ఆంజనేయులు

మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు

కంబాలపల్లి మాజీ సర్పంచ్ ముత్యాల రవి కుమార్

ఇస్లాంపుర, 18 వార్డు, 16వ వార్డు, 20వ వార్డు ,బిఎన్నార్ కాలనీ, ముత్యాలమ్మ వీధి .

జనసేన పార్టీ నాయకుడు చందు నాయక్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

ఘనంగా జన్మదిన వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీల రవికుమార్ జన్మదిన పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి వైద్య బృందం చే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కేకు కోసి శాలవతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలోని అయ్యప్పస్వామి లకు అన్నప్రసాద అన్నప్రసాదానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నీల రవికుమార్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పార్టీ నాయకులతో పాటు వివిధ సంస్థలు దేవాలయ అధ్యక్షులు స్వచ్ఛంద సంస్థలు వార్డు కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తో పాటు క్లబ్ సభ్యులు పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కళ్యాణ మండపం అధ్యక్షులు, శ్రీ అయ్యప్ప స్వామి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు కార్యదర్శిలతోపాటు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు కేకు కోసి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జన్మదిన పురస్కరించుకొని అన్నదానం



పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ సభ్యులు

అన్నదానాలకు మించిన దానం లేదు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ

దేవరకొండ నీలగిరి వార్త

అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహాదానమని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. లయన్ వనం శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకొని గురువారం కొత్త బస్టాండ్ లోని ప్రయాణికులకు అల్పాహారాన్ని పులిహోర అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంతో లయన్స్ క్లబ్ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.లయన్స్ క్లబ్ పనిచేయడం గర్వంగా ఉందని తనకు లయన్స్ సభ్యులు అందిస్తున్న సహకారం మరువలేనిదని వారి వారి జన్మదినాలు వివాహ వార్షికోత్సవాలకు తప్పనిసరిగా పేదలకు సహాయం అందిస్తూ బాసటగా నిలుస్తున్నారని ప్రతి ఒక్కరిలో సేవాధార్మికత్వం దాగుందని లయన్స్ క్లబ్ వారి యొక్క దాతృత్వాన్ని వెలికి తీస్తుందని అన్నారు. డబ్బు శాశ్వతం కాదని పేదవారి కోసం సహాయం అందించే కార్యక్రమాలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్ కోశాధికారి చిలుకూరి నిరంజన్ ,జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, గాజుల రాజేష్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు వనం శ్రీను, నీల రవికుమార్,తిప్పర్తి రుక్మారెడ్డి గూడెల్లి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు సైకిళ్ల పంపిణీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సమాజంలో సామాజిక సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 25 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోటరీ వరంగల్ సెంట్రల్ క్లబ్ రోటేరియన్ జూలూరు కృష్ణమూర్తి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా దృక్పథంతో రోటరీ క్లబ్ ద్వారా విద్య, వైద్యం, పర్యావరణం వంటి అంశాలలో సమాజ చేయడం జరుగుతున్నాయని కొనియాడారు. ముమ్ముందు కూడా రోటరీ క్లబ్ ద్వారా సమాజ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, రొటీరియన్ కోరే చంద్రమౌళి వరంగల్, జి.జ్ఞాన ప్రకాష్ అసిస్టెంట్ గవర్నర్,
క్లబ్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి సబ్బని కృష్ణ హరి, సీనియర్ రోటీరియన్ శ్రీశైలం, ప్రోగ్రాం చైర్మన్ పి.సత్యం, ధనుంజయ, బాలకిషన్, నాగభూషణం, డి.వి. వెంకటరాజం, భాస్కర్, జైపాల్ రేడ్డి , చంద్రశేఖర్, హెచ్.ఎన్.రెడ్డి, శంకర్, విద్యార్థినులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ 99వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత కమ్యూనిస్ట్ పార్టీ( సిపిఐ ) 99 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలనీ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి పిలిపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మండల కమిటీ సమావేశం ఎండీ రహ్మతుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ సిపిఐ దాడిత పీడిత ప్రజల పక్షపాతి అని గత 99 సంవత్సరాలుగా పేద ప్రజల పక్షాన సుదీర్ఘ పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రస్తుతం దేశంలో నిరంకుశ మతోన్మాద ప్రభుత్వం 3వ సారి అధికారం లోకి వచ్చిందని కానీ ఎన్నికలప్పుడు 400 పై చిలుకు సీట్లతో అధికారాన్ని చేపట్టి భారత రాజ్యాంగాన్ని మారుస్తాం అని ప్రగల్భాలు పలికిన బీజేపీ కి ప్రజలు ఓటు తో చెంప పెట్టు పెట్టారని ప్రస్తుతం రెండు చంక కర్రలతో చంద్రబాబు, నితీష్ కుమార్ లతో దేశంలో అస్థిర ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ప్రపంచ దేశాలు కమ్యూనిజం వైపు మళ్లుతున్నాయని మొన్నటికి మొన్న శ్రీలంక లో కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పడిందని కరడు గట్టిన ఫాసిస్టు దేశాలలో సైతం కమ్యూనిస్టులు పుంజుకుంటున్నారని అన్నారు రాబోయే రోజుల్లో కమ్యూనిస్ట్ పార్టీలు మరింత బలోపేతం అవుతాయని దానికోసం అందరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ యునుస్, మండల కన్వీనర్ సముద్రాల రాజు, ఆశీర్వాదం, యాదగిరి, నాగరాజు %ఖుఅంట% నాయకులు పస్తం పృథ్విరాజ్,పొన్న సాయిలు, కొలిపాక రంజిత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు

**రాజకీయ నాయకులతో సమావేశం.**



ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 12.

త్వరలో జరనున్న గ్రామపంచాయతీ ఎన్నికల కు గాను మండల పరిషత్ గుర్తించిన పోలింగ్ బూతులను ఆమోదింప చేసేందుకు గురువారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల మండల స్థాయి నాయకులు సమావేశం నిర్వహించారు యు ఓపి ఆర్ డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముదిగొండ మండలంలో 246 పోలింగ్ బూత్ లను గుర్తించామని హై స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలో అన్ని ఒకే పరిధిలో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు యు ఓపి ఆర్ డి వివరించారు గతంలో పాఠశాలలకు ఆనుకొని ఉన్న గ్రామపంచాయతీలు వంట గదులు ల నుండి తొలగించినట్లు ఆయన వివరించారు గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల బూతులు కంటే ఈ ఎన్నికలు ప్రత్యేక రీత్యా పోలీస్ బందోబస్తు మరియు రిటర్నింగ్ ఆఫీసర్ అబ్జర్వర్ లు ఉన్నత స్థాయి అధికారులు పరిశీలన కు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు వీటిని అఖిలపక్ష నాయకులు ఆమోదింప చేశారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బంకా మల్లయ్య సిపిఎం పార్టీ నాయకులు ఎం దామోదర్ కోలేటి ఉపేందర్ టిడిపి నాయకులు కనపర్తి వీరబాబు మరియు మండల పరిషత్ సూపర్నెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని మనమే సంరక్షించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**డ్రైవర్లకు యోగా తరగతుల నిర్వహణకు చర్యలు**

**ఆటో డ్రైవర్లకు చేపట్టిన ప్రత్యేక హెల్త్ క్యాంప్ ను పరిశీలించిన కలెక్టర్**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 12:

మన ఆరోగ్యాన్ని మనమే సంరక్షించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం ఆవరణలో ఆటో డ్రైవర్లకు జరుగుతున్న ప్రత్యేక హెల్త్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ఒత్తిడి తగ్గించుకునేందుకు ఒక బ్యాచ్ యోగా తరగతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, జనవరి లోపు వారానికి 3 యోగా క్లాస్ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యోగా తరగతులలో నేర్చుకున్న అంశాలను ఆటో డ్రైవర్లు రెగ్యులర్ గా ఫాలో కావాలని అన్నారు. ఆటో రిక్షా కార్మికులకు ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా 2 రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, నగరంలో శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రం, నయా బజార్ హై స్కూల్ గ్రౌండ్, స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో వైద్య శిబిరాలు జరుగుతున్నాయని, ఆటో కార్మికులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వైద్య శిబిరాలలో ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కంటి పరీక్ష, ల్యాబ్, ఫార్మసీ, తదితర పరీక్షలు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మధ్యలో కళాశాల మానివేసిన డ్రాప్ ఔట్ విద్యార్థులను మళ్ళీ తరగతి గదిలో కూర్చోబెట్టలనీ తెలిపారు. కళాశాలల విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కళాశాలకు దగ్గరలో ఉన్న మత్తు, డ్రగ్స్ దుకాణములు ఉన్నట్లయితే పోలీసు అధికారులకు తెలియజేసి మూసి వేయించాలని సూచించారు. మానసికంగా బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి టేలీమానస్ నెంబర్ 14416 కు తెలియజేసి కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. ఆత్మహత్యల నిరోధానికి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉదయం పూట మెడిటేషన్, యోగా వంటి కార్యక్రమాలను కళాశాలల్లో నిర్వహించాలని తెలిపారు. వార్షిక పరీక్షల రుసుములను విద్యార్థులు చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి షేక్ సలాం, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సుకు ప్రముఖులకు ఆహ్వానం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



హైదరాబాదు చేరుకుని ఈనెల 21వ తేదీన జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మీయ సదస్సుకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు జరుగు ఉద్యమ కళాకారుల సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేయుటకు శ్రీయుత గౌరవ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు జూపెల్లి. కృష్ణారావు. తెలంగాణ సాంస్కృతిక సారథి శ్రీమతి గద్దర్ వెన్నెలక్క. ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ. తెలంగాణ ఆంధ్ర అరుణోదయ సాంస్కృతిక చైర్ పర్సన్ విమలక్క. వరంగల్ శ్రీనివాస్ నేర్నాల కిషోర్.వం తడుపుల నాగరాజు దరువు యెల్లన్నని కలిశారు హైదరాబాద్ లోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద ఉద్యమ సదస్సు ఆహ్వాన పత్రం రాష్ట్ర అధ్యక్షులు. రాష్ట్ర కన్వీనర్ తో పలువురు ఆవిష్కరణ చేయడం జరిగింది.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదములతో పాటు కండువాలను అందజేసి ఇట్టి సదస్సుకు తాము తప్పకుండా రావాలని ఆహ్వానించనైనది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు రాష్ట్ర ఉద్యమకారుల ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి ఉద్యమకారుల టి యు ఎఫ్ టివి ఎండి వెంగళ భాస్కర్ ఉద్యమకారుల రాష్ట్ర మహిళా విభాగము ఉపాధ్యక్షురాలు కాయితీ జానకి రెడ్డి తెలంగాణ ఉద్యమ కళా కారుల రాష్ట్ర కన్వీనర్ ఎలా పోశెట్టి. కళాకారుల ఉత్తరతెలంగాణ ఉద్యమకళా కారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య ఉద్యమ కళాకారుల జిల్లా సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్ పాల్గొన్నారు.

# ఈ నెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్

**రాజీయే రాజమార్గం.**

**లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**

**వరంగల్ పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ
ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో
ఌ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,
ఌ సివిల్ తగాదా కేసులు,
ఌ ఆస్తి విభజన కేసులు,
ఌ కుటుంబపరమైన కేసులు,
ఌ వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,
ఌ బ్యాంకు రికవరీ,
ఌ విద్యుత్ చౌర్యం,
ఌ చెక్ బౌన్స్
మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేయడం జరిగింది.

# బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డుల అందజేత



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం వరంగల్ నగరంలోని బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఇట్టి యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకొని కార్మికులకు వ్యక్తిగత గుర్తింపు కార్డులను ఇవ్వడం జరిగినది ఏర్పాటు చేయడంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు సహాయ సహకారంతో నూతన యూనియన్ను ఏర్పాటు చేసుకోవడంలో వారు అందించిన సహాయానికి యూనియన్ తరపున అధ్యక్షులైన తాజుద్దీన్ కృతజ్ఞతలు చెప్పారు ఐడీ కార్డు లే కాకుండా ప్రతీ కార్మికుడికి లేబర్ కార్డు కల్పిస్తానని చెప్పి కొండా మురళీధర్ రావు హామీ ఇవ్వడం జరిగింది నిరుపేదల మైన మాకు ఇంత శ్రద్ధతో యూనియన్ ఏర్పాటు చేసి లేబర్ కార్డులు ఇచ్చిన కొండా దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పి బేకర్స్ మాస్టర్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు నేటి ఐడి కార్డు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఇంతేజార్ గంజ్ సిఐ షుకుర్ స్థానిక కార్పొరేటర్ ఫురా□న్ పాల్గొన్నారు. ఈ యూనియన్ ఏర్పాటులో ముందు నుంచి మాకు సహాయ సహకారాలు అందించి మాకు అండగా నిలబడ్డ మా విశిష్ట అతిథి మమ్మద్ అయూబ్ పాల్గొని ఐడి కార్డులు అందజేస్తూ వారికి ముస్ముందు అడ్డగా ఉంటామని అన్నారు. యూనియన్ సభ్యులు అందరూ కలిసి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి లబ్ధిని పొందే విధంగా మీకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి మహమ్మద్ అయు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని విధాల సహకరించిన నిరుపేదల పక్షపాతి అయిన కొండా దంపతులకు అయూబ్ సభ వేదికపై నుండి శుభాకాంక్షలు తెలిపారు. 150 మంది లేబర్లు ముఖ్య నాయకులు కమిటీ సభ్యులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం ఎల్బీనగర్ కాస్మో ఫంక్షన్ హాల్లో జరిగినది.



నీలగిరి వార్త:

మన ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు కాంగ్రెస్ పార్టీ విలేజ్ కమిటీ అధ్యక్షులు సాయ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ మేకల గోపాల్ నాయకులు మన్నె వెంకట్ బోయిని హనుమాన్లు మొన్నే మల్లేశం మైనార్టీ అధ్యక్షులు షకీల్ యూత్ అధ్యక్షులు పల్లె రాజు గుడాల వెంకట్ రాములు ప్రవీణ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గురుకుల రాము దివిటికిష్టయ్య మొన్న యాదగిరి భీమయ్య కేశవులు తదితరులు పాల్గొన్నారు మన ఎమ్మెల్యే మదన్మోహన్ గారికి జీవితాంతం రుణపడి ఉంటామని పంపిణీదారులు తెలియజేశారు జై కాంగ్రెస్ జై మదన్ అన్న జై రేవంత్ రెడ్డి.

నీలగిరి వార్త:



నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్లు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు విలేజ్ ప్రెసిడెంట్ సాయ గౌడ్ మొన్నే వెంకట్ బోయిని హనుమన్లు మొన్న మల్లేశం మేకల గోపాల్ రమేష్ పల్లె రాజు కిషన్ స్టాలిన్ కుమ్మరి విట్టల్ వెంకట్ రాములు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చత్తీస్ గడ్ లో మరోసారి భారీ ఎన్ కౌంటర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఛత్తీస్ ఘడ్ అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం పోలీసులకు మావోయిస్టులకు భారీ ఎన్ కౌంటర్ జరిగినట్టు తెలుస్తుంది, ఈ ఎన్ కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసు అధికారులు చెబుతున్నా రు.బుధవారం రాత్రి నుంచి అబూజ్ మడ్ అటవీ ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. గురు వారం తెల్లవారుజాము నుంచి ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అబూజ్ మడ్‌తో పాటు రాష్ట్రంలో మావోయి స్టులకు పట్టున్న ప్రాంతాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ను పెంచాయి. నెల రోజల వ్యవధిలో పోలీసుల కాల్పుల్లో సుమారు 60 మంది మావోయిస్టులు మరణించారు.కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్ పూర్, కొండగావ్ జిల్లాల భద్రతా బలగాలు పాల్గొన్నాయి. కూంబింగ్ జరుపుతున్న తమ బలగాలకు మావోయి స్టులు తారసపడ్డారని..ఈ సమయంలో ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 22న కోంటా పరిధిలో జరిగిన ఎన్ కౌంటర్ లో 10 మంది మావోయిస్టులు మరణిం చారు.ఈ నెల 8న బీజా పూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఓ మావోయిస్టు మరణించారు.

# సిల్వర్ క్రౌన్ హైస్కూల్లో ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని 43వ డివిజన్ పరిధి రంగశాయిపేట శివారు బెస్తం చెరువు దగ్గర గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో విద్యార్థులు మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామునూరు ఇన్స్పెక్టర్ రమేష్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, కృష్ణవేణి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత అతిథులతో కలిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను పరిశీలించి వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా రకరకాల వంటలు తయారు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలిపారు. అలాగే విద్యార్థులు బయటి జంక్ ఫుడ్స్ వంటి ఆహార పదార్థాలు తినకుండా ఇంటి వద్ద తయారుచేసిన పోషక ఆహారాన్ని తినాలని సూచించారు. ప్రిన్సిపల్ కూచన కవిత మాట్లాడుతూ సుమారు 90 రకాల వంటకాలు విద్యార్థిని విద్యార్థులు స్వయంగా తయారుచేసి ప్రదర్శించినట్లు తెలిపారు. ఆధునిక మరియు సాంప్రదాయక వంటకాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్ లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్, ప్రిన్సిపల్ కూచన కవిత ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కూచన కవిత, డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**విద్యార్థుల హాజరు డ్రాప్ ఔట్ లేకుండా చూడాలి**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల హాజరు, మానసిక స్థైర్యం, తదితర అంశాలను కళాశాల యాజమాన్యాలు నిరంతరం సమీక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అన్ని కళాశాలల్లో ఆంటీ-డ్రగ్ కమిటీలు, టెలీమానస్, పరీక్ష ఫీజుల చెల్లింపు, అడ్మీషన్లు, డ్రాపవుట్ విద్యార్థుల హాజరు మెరుగు పర్చుకోవడం పై చర్యలు, పేరెంట్స్ కమిటీ మీటింగ్ తదితర అంశాలపై నివేదికలు సేకరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలై పోతున్నారని చదువుమీద, కుటుంబ బాధ్యతలపట్ల తల్లిదండ్రుల పట్ల నిరంతరం వారితో మాట్లాడి అన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలను సాధించాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు తో పాటు, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ర్యాగింగ్ అనేది పరిచయం పెంచుకునే లా ఉండాలి విద్యార్థులకు మద్దతుగా భావించే గౌరవం, సానుభూతి, కలుపుకుని పోయే స్వభావ సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి అధికారులు, మమునూర్ ఏసీపీ తిరుపతి, డిఆర్వో విజయ లక్ష్మి, ఆర్. అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, డీయంహెచ్ ఓ సాంబశివరావు, జిల్లా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ మోహన్ దాస్ ,ప్రభుత్వరంగ కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్లు, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చెయ్యాలి



ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 12.

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. గత ముప్పై సంవత్సరాల నుంచి మాదిగ సమాజం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి-యం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు) నేతృత్వంలో యస్సీ వర్గీకరణ జరగాలని అలుపెరగని పోరాటాన్ని ఎందరో అమరుల త్యాగాలు చేసిన సంగతి తమరి దృష్టికి తీసుకువస్తున్నాము. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ రిజర్వేషన్లు దళితుల లోని అన్ని వర్గాలకు అవకాశాలు రావడం లేదు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు అయ్యే వరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు గానీ, కొత్త నోటిఫికేషన్లు గానీ ఇవ్వరాదని విజ్ఞప్తి చేస్తున్నాము. తరతరాలుగా అణచివేతకు గురవుతున్న మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసి రిజర్వేషన్ల ఫలాలు అందరికీ న్యాయబద్ధంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయ్యాలని కోరుకుతున్నాము. ఈ కార్యక్రమంలో యం ఇ ఫ్ జిల్లా నాయకులు బొడ్డు సంజీవరావు మాదిగ, యం ఎస్ పి జిల్లా నాయకులు నూకల నాగేశ్వరరావు మాదిగ యం ఎస్ పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, యం ఎస్ పి మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ,ముదిగొండ యం ర్ పి ఎస్ అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ, అధికార ప్రతినిధి ఇరుకు రమేష్ మాదిగ, యండ్రతి నాగరాజు మాదిగ, నారాపంగు కిరణ్ మాదిగ,లంజపల్లి వెంకటేశ్వర్లు మాదిగ,ఆడప నాగేంద్రబాబు మాదిగ,బొడ్డు నాగరాజు మాదిగ దగ్గుపాటి రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 12:

నగర పరిధిలో కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనీ, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు.

గంజాయి విక్రయాలు చేసే వారిపై పి.డి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. మన నగరానికి ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, మాధక ద్రవ్యాల సరఫరా రావడానికి వీలు లేదని, యువత భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత అంశంగా డ్రగ్స్ అంశాన్ని పరిశీలించాలని అన్నారు. రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా న్యాయం చేయకపోవడం విచారకరం

**ఎంపీ రవిచంద్ర**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా అన్ని రంగాలలో మనకు అన్యాయమే జరుగుతుండడం తీవ్ర విచారకరమని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. మోడీ ప్రధాని పదవి చేపట్టి 11సంవత్సరాలు పూర్తైన కూడా కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం, చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం వ్యవస్థావకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యాన ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం సదస్సు జరిగింది. కులగణనను దేశవ్యాప్తంగా వెంటనే చేపట్టాలి, చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలంటూ ఏర్పాటు చేసిన సదస్సుకు ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సదస్సులో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, జనాభాలో 60శాతానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా జనగణన త్వరలో మొదలుకానున్నందున,ఇందులో కులగణనను కూడా ఒక అంశంగా చేపట్టి అన్ని కులాల జనాభా మొత్తాన్ని తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా వచ్చే ఎన్నికల నుంచి చట్టసభలలో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలవ్వడానికి వీలవుతుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టకుండా, ఓబీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించకుండా మహిళా రిజర్వేషన్స్ అమలు పర్చడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళ ,ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ రాష్ట్రం ఏర్పాటైన మొదట్లోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ మంత్రిమండలిలో ఏడాదిగా ఖాళీగా ఉన్న 6 స్థానాల భర్తీ సందర్భంగా బీసీలకు ప్రాధాన్య తనివ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో బీసీలకు సముచిత గౌరవం లభించిందని వివరించారు. మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగడం ద్వారా చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించుకుందామని ఎంపీ రవిచంద్ర ఓబీసీలకు పిలుపునిచ్చారు. ఈ విధమైన సభలు, సమావేశాలు, సదస్సులు, చర్చాగోష్ఠుల ద్వారా ఓబీసీల సంఘటిత శక్తిని దేశవ్యాప్తంగా చాటి చెబుదామన్నారు. ఈ సదస్సులో మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్,మాజీ ఎమ్మెల్యే అనిల్, ఓబీసీ నాయకులు సిద్దేశ్వర్,డీ.వేలాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి ఓబీసీల ఐక్యత వర్ధిల్లాలి","చేపట్టాలి చేపట్టాలి కులగణనను దేశవ్యాప్తంగా వెంటనే చేపట్టాలి","ఏర్పాటు చేయాలి ఏర్పాటు చేయాలి కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి"," అమలు చేయాలి అమలు చేయాలి చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలు చేయాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# విద్య, వైద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ పీ.హెచ్. సీ కి మంజూరైన 108 సర్వీస్ అంబులెన్స్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 681 మంది వైద్యులను నియమించిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిసి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అందుకు ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని 100 పడకల ఆసుపత్రికి కేటాయిం చాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా వారు మంజూరు ఇచ్చినట్లు వెల్లడించారు. త్వరలో 45 కోట్లతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించుకోబోతున్నామని తెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం 9 పీ.హెచ్.సీ లు ఉన్నాయని మరో 3 పీ.హెచ్.సీ లు చిల్పూరు, పెద్ద పెండ్యాల, కంచనపల్లికి రాబోతున్నాయని వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దిశగా 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను త్వరలో నిర్మించుకోబోతున్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా అని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క ఏడాది పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి పనులకు 750 కోట్ల జీవోలు తీసుకు వచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ ఒక్క నియోజకవర్గానికి ఇన్ని నిధులు రాలేదన్నారు. జనవరి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోబోతున్నామని, అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే నాలుగేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం జరగాలి




**59 ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేయాలి**

**జిల్లా యూనిట్ గా రిజర్వేషన్ల అమలు చేయాలి**

**విలేకరుల సమావేశంలో టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్12:

వర్గీకరణతో ఎస్సీలోని అన్ని కులాలకు న్యాయం జరగాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ప్రతిష్టంగా అమలుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటుచేసి జిల్లాల వారీగా దళిత సంఘాలు, మేధావుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో ఎస్సీలోని 59 ఉప కులాలకు వారి జనాభా దామోషా ప్రకారం రిజర్వేషన్ శాతం కల్పించాలన్నారు. జిల్లా యూనిట్ గా నియమించే ఎటువంటి ఉద్యోగాలలోనైనా జిల్లాలోని ఆయా ఎస్సీ కులాల జనాభా దామషా ప్రకారం రిజర్వేషన్ల శాతం అమలు చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ప్రైవేటు రంగాలలో కూడా ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో ఎస్సీ కులాలలో ఎక్కువ శాతం ఉన్నవారికి సీట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా నామినేటెడ్, దేవాలయ కమిటీలలో కూడా ఎస్సీ వర్గీకరణను పటిష్టంగా అమలుచేసే విధంగా చట్టం చేయాలని అన్నారు.

"తెలంగాణ ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి"

ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎస్సీ వర్గీకరణపై అధ్యయన కోసం ఖమ్మం కు వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు పైన తెలిపిన వివిధ అంశాలపై వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కస్తాల క్రాంతి కుమార్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ ప్రముఖులతో కలిసి హక్కుల సాధనకు ఢిల్లీలో ఆందోళన

**చట్టసభల్లో ఓబీసీలకు 33%రిజర్వేషన్స్ కల్పించాలి**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎన్నికలప్పుడు తమ ఓబీసీల ఓట్లయితే కావాలి కానీ రాజ్యాధికారంలో సముచిత స్థానం ఎందుకు కల్పించడం లేదంటూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పాలకులను నిలదీశారు. దేశ జనాభాలో తాము 60శాతానికి పైగా ఉన్నా కూడా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గురువారం ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం వ్యవస్థావకులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యాన జరిగిన మహాధర్నాకు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సర్ధార్ పుటం పురుషోత్తమ రావు తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు సిద్దేశ్వర్, కిరణ్, వేల్పుల శ్రీనివాస్,పర్వతం సతీష్, అరుణ,చామకూరి రాజు, డీ.వేలాద్రి, కే.వీ.గౌడ్ తదితరులతో కలిసి వందలాది మంది పాల్గొన్నారు. "జై బీసీ జైజై బీసీ","ఏర్పాటు చేయాలి ఏర్పాటు చేయాలి కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి","చేపట్టాలి చేపట్టాలి కులగణనను దేశవ్యాప్తంగా వెంటనే చేపట్టాలి","ప్రవేశపెట్టాలి ప్రవేశపెట్టాలి పార్లమెంటులో ఓబీసీ రిజర్వేషన్స్ బిల్లును ప్రవేశపెట్టాలి","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి ఓబీసీల ఐక్యత వర్ధిల్లాలి","పోరాడుదాం పోరాడు దాం న్యాయమైన హక్కుల సాధనకు, వాటా దక్కించుకునేందుకు పోరాడుదాం"అనే నినాదాలతో జంతర్ మంతర్ పరిసరాలు దద్దరిల్లాయి.

# జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి.

**జర్నలిస్ట్ పెన్షన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి .**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా జర్నలిస్టు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని టీఎస్జేయు రాష్ట్ర కమిటీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసింది. అలాగే 10 లక్షల రూపాయల ఉచిత జీవిత బీమా సదుపాయం కల్పించాలని టీఎస్ జేయు నాయకత్వం మంత్రిని కోరింది. అక్రిడేషన్ల కమిటీలు పునరుద్ధరణ చేసి జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలనికోరారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్ట్ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల అందరికీ అందేలా చూడాలని కమిటీ కోరింది. రాబోయే అక్రిడేషన్ కమిటీలలో అన్ని జర్నలిస్టు సంఘాలకు భాగస్వామ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు క్రాంతి కుమార్ అశోక్ తదితరులు ఉన్నారు. ప్రధాన డిమాండ్లు-చిన్న పత్రికలను తక్షణమే ఎమ్ప్యానెల్‌మెంట్‌లో చేయాలి. సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలి.

మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలి. మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలి.